BHARATH SAMACHAR DIGITAL

25, సెప్టెంబర్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు స్మరణీయం





భారత్ సమాచార్, మెదక్ జిల్లా: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలను మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నీరుడు చంద్రయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అంత్యోదయ భావనను స్మరించుకున్న నాయకులు

దేశ సేవ, సమాజ సేవ పట్ల పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన నిబద్ధతను ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ప్రతిపాదించిన అంత్యోదయ భావన, ప్రజా సంక్షేమానికి ఆయన అందించిన ఆలోచనలు, సేవలను గుర్తు చేసుకున్నారు.

భారీగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరా రెడ్డి, కౌన్సిలర్లు నిరంజన్ దాసు, శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, మాజీ ఎంపీపీ రమణారావు, జిల్లా కార్యదర్శి బాలరాజు, బీజేపీ కౌన్సిల్ మెంబర్ గుండం శంకర్ పాల్గొన్నారు.

అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగసాని రాజు, బోర్వెల్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు దిగంబర్, ఎద్దు రమేష్ యాదవ్, బబ్బురి కృష్ణ, నర్సింగ్ రావు, దుర్గాప్రసాద్, కొండి చందు, కుమ్మరి ఈశ్వర్, బాలేష్, మేఘనాథ్, వంశీ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళులు అర్పించారు.

© 2026 Bharath Samachar